సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 31 జనవరి 2024 : పేజీలు 11

# గాంధీజీకి నివాళులు

## అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జాతిపిత మహత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం లంగర్‌హౌ జ్‌లోని బాపూఘాట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రె డ్డితోపాటు పలువురు ప్రముఖులు సందర్శించి, గాంధీజీ సమాధివద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూఘాట్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి విచ్చేసి,బాపూజీకి ఘనంగా నివాళులు అర్పి ంచాఉ. ఈ సందర్భంగా ప్రభుత్వ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజీ బృందం బాపూజీకి ప్రియమైన గీతాలను ఆలపించారు. హిందూ -ముస్లీం,క్రిష్టియన్,సిక్కు,బౌద్ధ మతాలకు సంబంధించిన పవిత్ర గ్రంథాల నుంచి పలువురు మత పెద్దలు పఠించారు. బాపూఘాట్ ఆవరణలోనున్న గాంధీజీ విగ్రహానికి

మిగతా 2లో

# అభివృద్ధే లక్ష్యం

## హిమాయత్‌నగర్‌లో రూ.కోటి 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకుగాను రూ. కోటి 40 లక్షల అభివృద్ధి పనులను హిమా యత్ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. మంగళవారం డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 5, 9 లలో కోటి రూపాయలతోనూ తన సీసీ రోడ్లకు , విటల్వాడి బస్తీలో రూ. 40 లక్షలతో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ పనులు అసెంబ్లీ ఎలక్షన్లకు ముందే ప్రారంభించాల్సి ఉన్న , ఎలక్షన్ కోడ్ కారణంగా నిలిచిపో యాయని అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటూ ఉండడంతో స్థానిక కార్పొరేటర్ కోరిక మేరకు అతి తక్కువ సమయంలోనే పనులను ప్రారం భించామని వెల్లడించారు. ఈ పనులను నత్త నడకను కాకుండా ... శరవేగంతో పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచిం చారు. రాబోయే రోజుల్లో డివిజన్లో మరికొన్ని అభివృాఎద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతామని వెల్లడించారు. డివిజన్ అభివృాఎద్ధి కొరకు నిరంతరం తపిస్తూ, ప్రజల మధ్యనే ఉం టున్న కార్పొరేటర్ దంపతులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

మిగతా 2లో

# పాతబస్తీలో విద్యుత్ బిల్ కలెక్టర్‌పై దాడి

## కూర్మగుడా కార్పొరేటర్ మహాపారా ఇంటి బకాయి ఉండటంతో వెళ్లిన విద్యుత్ ఉద్యోగిపై ఆరుగురు దాడి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ::హైదరాబాద్ పాతబస్తీ మాదన్న పేట పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ బకాయిలు వసూళ్లు చేస్తున్న విద్యుత్ ఉద్యోగి రజినేశ్ బాబు పై కూర్మగుడా కార్పొరేటర్ మహా పారా సోదరుడు శరఫత్, ఓ అద్వకేటతో మరో నలుగురు దాడి చేశారు.వివరాల ప్రకారం.. కూర్మగుడా కార్పొరేటర్ మహాపారా ఇంటి పై దాదాపు ఒక సంవత్సరం ఇంటి బకాయి ఉండటం విద్యుత్ బిల్ కలెక్టర్ రజినీష్ బాబు వెళ్లడం జరిగింది. దింతో కార్పొరేటర్ సోదరుడు శరఫత్ అలీ, ఓ అడ్వకేట్ మరో నలుగురు దాడి చేశారు. పాతబస్తీకి చెందిన శరఫత్ అలీ, అక్రమ అలీలు దాడి చేశారు. బాధితునికి తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్కి తరలించారు. టీఎస్ యుఈ ఈ యు - సిఐటియు యూనియన్ సభ్యులు పోలీసు స్టేషన్లకు చేరుకొని పిర్యాదు చేసారు..

మిగతా 2లో

# పార్కింగ్ సమస్యకు ప్రత్యామ్నాయాలను చూపించండి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : షాపూర్ నగర్ రైతు బజార్ రవాణా లారీ డ్రైవర్ల అసోసి యేషన్ పార్కిం గ్ సమస్యను పరిష్కరిం చాలని కోరుతూ ఎమ్మెల్యే కేపీ. వివేకానం దను కలిసి విన్నవించగా మంగళవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఐలా అధికా రులను ఫోన్ ద్వారా సంప్రదించి రవాణా లారీ డ్రైవర్ల పార్కింగ్ సమస్యకు ప్రత్యామ్నాయలను చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రవాణా లారీ డ్రైవర్ల పార్కింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, అసోసియేషన్ సభ్యులు అర్జున్, మల్లారెడ్డి, మహమ్మద్ హుస్సేన్, మనోహర్, అంజయ్య, ప్రకాష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కేపీ వివేకానందకు జననీరాజనం



జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : తమకు కృతజ్ఞతలు తెలిపేందుకు వస్తున్న అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ప్రజలు అడుగడుగున మంగళ హారతులు, గజమాలలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆయన చేపట్టిన కృతజ్ఞత యాత్ర పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది. మంగళవారం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మగదుమ్ నగర్, బీహార్ బస్తి, సీసల బస్తి, భగత్ సింగ్ మార్గ్, శ్రీనివాస్ నగర్, రింగ్ బస్తి, పొలాల బస్తి లలో కృతజ్ఞత యాత్ర ముమ్మరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 85576 ఓట్ల మెజార్టీతో నాకు ఇంతటి అఖండ మెజారిటీని అందించి, గెలిపించి మీరు గెలిచారని నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్రిష్ణ గౌడ్, జైహింద్, హజ్రత్ అలీ, మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, పావుల్ గౌడ్, శశిధర్, సాజిద్, అజం, లక్ష్మణ్, మెట్ల శ్రీను, సువర్ణ, రేణుక యాదవ్, లత, సునీత, జ్యోతి, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగర్ కాంప్లెక్స్‌లో అయోధ్య రామయ్య పాదుకల దర్శన భాగ్యం

## సీతా రామాంజనేయుల స్వామి ఆలయంలో పాదుకలను దర్శించుకోవాలన్న జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవారం రోజుల్లో ఆయోధ్యకు చేరబోయే అయోధ్య రామయ్య పాదుకలు ఈనెల 31వ తేదీ బుధవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని సాగర్ కాంప్లెక్స్‌కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ నుండి అయోధ్య రామయ్య పాదుకలు శ్రీ మద్విరాట్ కళా కుబేర్ కు చెందిన లోహ శిల్పి పిట్టంపల్లి రామలింగాచారి అయోధ్య రామయ్యకు పాదుకలు తయారు చేశారు. వారం రోజుల్లో హైదరాబాద్ నుండి అయోధ్యకు చేరబోయే తరుణంలో బిన్‌రెడ్డినగర్ సాగర్ కాంప్లెక్స్‌కు చెందిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మ శ్రీ కౌలె జగన్నాదం కాలనీల వాసుల సౌకర్యార్థం సాగర్ కాంప్లెక్స్ లోని రామాలయం గుడిలో ఉంచడానికి ఒక రోజు సమయం కోరారు. అందులో భాగంగానే బుదవారం జనవరి 31వ తేదీ ఉదయం 8 గంటల నుండి



10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు భక్తుల దర్శన భాగ్యం కోసం పాదుకలు అందుబాటులో ఉంచడానికి ఏర్పాట్లు చేశారు. ఇంతటి మహత్తర మైన అవకాశాన్ని భక్తులు, కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని, అయోధ్య రామయ్యకు సమర్పించే పాదుకలను దర్శించుకొని శ్రీ రాముని కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా జగన్నాదం తెలిపారు.

# ఆర్టీఏ కార్యాలయంలోని అవినీతిపై కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలి

### సిటీ ఆటో రిక్ష మోటర్ క్యాబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమూద్ మక్కి




చార్మినార్, మేజర్ న్యూస్: అవినీతి ని నిర్మూలించడంలో విఫలంకావడంవల్లే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ ఘోర ఓటమిని పొందిందని సిటీ ఆటో రిక్ష మోటర్ క్యాబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమూద్ మక్కి పేర్కొన్నారు. అయన మీడియా తో మాట్లాడుతూ రవాణా శాఖలో పెరిగిపోయిన అవినీతిని నిర్మూలించడంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హైదరాబాద్ ఈస్ట్, వెస్ట్ ఆర్టీఏ కార్యాలయంలో జరిగిన వంద కోట్ల కుంభకోణంపై తాము సాక్ష్యాలతో సహా గత ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, హోమ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి కార్యదర్శి, హైదరాబాద్ కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. ఏడాది కిందటే ఈ కుంభకోణంపై ఫిర్యాదు చేసినా అవినీతికి కారకులైన ఈస్ట్, వెస్ట్ అధికారులపై నాటి ప్రభుత్వం కానీ, రవాణశాఖ ఉన్నతాధికారులు గానీ చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ అవినీతిపై వెంటనే చర్యలు చేపట్టి రవాణా శాఖ ఈస్ట్, వెస్ట్ అధికారుల కుంభకోణం పై సిబిఐ, సిబిసిఐడి, ఏసిబి అధికారులతో విచారణ చేయించి అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహమ్మద్ మక్కి డిమాండ్ చేశారు. వాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్ లు అవినీతికి పాల్పడిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , గత సంవత్సరం నుంచి సంబంధిత అధికారులకు ఆధారాలతో సహా పది సార్లు ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రవాణాశాఖలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేసి బాధ్యులైన అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో సిటీ ఆటో రిక్ష మోటర్ క్యాబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు,

# మంచినీటి పైపు లైన్



ముషీరాబాద్/ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్ దోమలగూడ తాళ్లబస్తీలో 7 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు మరియు దోమలగూడ సాధురం హాస్పిటల్ దగ్గర 7 లక్షల వ్యయంతో మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, కార్యదర్శి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు ఎస్ యాదగిరి, రామచందర్, కల్వ గోపి, రాజశేఖర్ గౌడ్, రాజేష్, ప్రభాకర్, పాస్పోర్ట్ శీను, లడ్డు, రఫిక్ బాయ్, మధు, లక్ష్మీనారాయణ, మాధవి, రూప, మంజుల, సుశీల, డీజీఎం కార్తీక్ రెడ్డి, ఏ ఈ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు

# సాహితీ పురస్కారాల ప్రదానం



వంశీ – లేఖిని జాతీయ పురస్కారాల ప్రదానం త్యాగరాయ గానసభ లో ఘనంగా జరిగింది.ఆచార్య.సుమతీ నరేంద్ర/వారణాసి నాగ లక్ష్మి/చెంగల్వల కామేశ్వరి/ సుజల గంటి /పోల్కంపల్లి శాంతా దేవి /అల్లూరి గౌరీ లక్ష్మి / గంటి భానుమతి / తురగా జయ శ్యామల / జీ ఎస్ లక్ష్మి – ఈ పురస్కారాలను అందుకున్నారు.పొత్తూరి విజయ లక్ష్మి /వంశీ రామరాజు / అత్తలూరు విజయ లక్ష్మి అతిధులుగా హాజరయ్యారు. **ముషీరాబాద్/మేజర్ న్యూస్...**

# అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**ఇలాంటి వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే ప్రజలు నిశ్చింతగా ఉండేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్లో సమస్యల పరిష్కారానికి అత్యంత చొరవ చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్షన్లు అయిపోయిన మరుసటి రోజునే ఎమ్మెల్యేను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపానని అన్నారు. తన కోరిక మేరకు స్పందించి నూతన రోడ్లు, డ్రైనేజ్ పైప్ లైన్ల పనులను నేడు ప్రారంభించినందుకు సంతోషకరమని అన్నారు. తమ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దేందుకు తమకు సహకరిస్తున్న ఎమ్మెల్యే కు తమ డివిజన్ ప్రజలు రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తారని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలను, నాయకులను ,మహిళలను పేరుపేరునా పిలిచి కొబ్బరికాయలను శిలాఫలకం వద్ద కొట్టించారు. ఈ కార్యక్రమంలో అన్నీ తానై వ్యవహరించి నాయకులు అందరిని ఏకతాటిపైకి తెచ్చి అభివృద్ధి పనులను విజయవంతంగా ప్రారంభింప చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ దివ్య ,డి ఈ ప్రవీణ్, జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, ఇన్చార్జిలు గణేష్ ,అశోక్ మహిళా అధ్యక్షురాలు మాధవి ,సీనియర్ నాయకులు రాజేందప్రసాద్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో విద్యుత్ బిల్ కలెక్టర్‌పై దాడి

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా ఆస్మాన్ ఘడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ..విద్యుత్ కార్మికుల పై ఇలాంటి దాడులు జరుగకుండా యాజమాన్యం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.పాతబస్తీలో విద్యుత్ కార్మికులు విధులు నిర్వహించాలంటే భయభ్రాంతులకు గురైతున్నారు అంటూ వాపోయారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆస్మాన్ ఘాట్ డివిజన్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు తెలిపారు

# గాంధీజీకి నివాళులు

**మొదటి పేజి తరువాయి :**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు వి. హనుమంత్‌రావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నిరంజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డి.జి.పి. రవి గుప్తా, జి.ఏ.డి. సెక్రెటరి అర్విందర్ సింగ్, బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో ఎం.సూర్యప్రకాష్,టూరిజం అధికారులు,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య,ఆర్.అండ్ బి. ,ట్రాన్స్‌కో,సమాచార పౌర సంబంధాల శాఖ,బల్దియా, జలమండలి, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు అమరవీరుల దినోత్సవం (షహీద్ దివాస్) వేడుకలు : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశానికి స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి త్యాగానికి గుర్తుగా దేశ వ్యాప్తంగా జనవరి 30న అమరవీరుల దినోత్సవం (షహీద్ దివాస్) గా నిర్వహించుకుంటున్నామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు గాంధీజీ అని అన్నారు. సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక లాభాల బాటలో రుషీల్ డెకర్ లిమిటెడ్ త్రైమాసిక ఫలితాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్థిరమైన ఎం.డి.ఎఫ్ మరియు లామినేట్‌ల యొక్క ప్రముఖ సరఫరాదారులలో ఒకటైన రుషీల్ డెకర్ లిమిటెడ్ డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.కంపెనీ తన ఎగుమతులను రాబోయే 3-4 సంవత్సరాలలో 500 కోట్లకు రెట్టింపు చేయడానికి సిద్ధంగా ఉంది, లామినేట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం మరియు విదేశీ మార్కెట్‌లలో విలువ-ఆధారిత ఉత్పత్తుల నిష్పత్తిని పెంచడం వంటి సినర్జిస్టిక్ వ్యూహాన్ని ఉపయోగించుకుంటుంది.డిసెంబర్ నెలలో, కర్నాటకలోని కంపెనీ యొక్క చిక్కమగళూరు ప్లాంట్ దాని అత్యధిక విక్రయాల పరిమాణాన్ని సాధించడమే కాకుండా, సామర్థ్య వినియోగంలో 120% అధిగమించి అసాధారణమైన కార్యాచరణ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. రుషీల్ డెకర్ యొక్క ఎకో-ఫ్రెండ్లీ ఎం.డి.ఎఫ్ సెగ్మెంట్ ఇప్పుడు విలువ పరంగా 52% ఉన్న విలువ ఆధారిత ఉత్పత్తులతో చెప్పుకోదగ్గ మైలురాయిని సాధించింది. కోసం ఎదురుచూస్తుంటే, కంపెనీ ఈ నిష్పత్తిని 55%కి మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్య విధానం దాని మొత్తం సాక్షాత్కారాలపై గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అంచనా వేయబడింది, ఉత్పత్తి వైవిధ్యం మరియు మెరుగైన విలువ సృష్టికి దాని అంకితభావాన్ని బలోపేతం చేస్తుంది.పనితీరుపై మాట్లాడుతూ, రుషీల్ డెకర్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృపేష్ ఠక్కర్ మాట్లాడుతూ, కంపెనీ వృద్ధి మార్గంలో గణనీయమైన పురోగతి బలమైన పనితీరు కోసం ఆశావాదాన్ని కలిగిస్తుంది. మేము మా దీర్ఘ-కాల దృష్టి వైపు ముందుకు సాగుతున్నప్పుడు, మేము వివేకంతో నిర్ణయం తీసుకోవడంలో కీలక పాత్రను గుర్తిస్తూ, విపరీతమైన ప్రభావాన్ని నివారించడం ద్వారా విస్తరణ మార్గాన్ని జాబితా చేస్తాము. ఫార్వర్డ్-థింకింగ్ విధానాన్ని ఆలింగనం చేసుకుంటూ, స్థిరమైన వృద్ధి కోసం మేము వ్యాపారానికి సంబంధించిన కొత్త రంగాలను చురుకుగా కోరుకుంటాము. ముందుకు చూస్తే, మా దృష్టి మార్కెట్ నాయకత్వాన్ని సాధించడమే కాకుండా ఆవిష్కరణ, స్థిరత్వం మరియు కస్టమర్ సంతృప్తి ద్వారా సానుకూల పరిశ్రమ మార్పుకు ఉత్ప్రేరకంగా మారడం కూడా.

# తెలంగాణ ఉద్యమ నేతపై కెసిఆర్ కుతంత్రం

**-ఉద్యమ నాయకుడు చట్టసభల్లోకి వస్తుండు అంటేనే వణికి పోతున్న కేసీఆర్**

**-టీజేఎస్ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కోదండరాం సప్తసభల్లోకి వస్తుంటే టిఆర్ఎస్ తట్టుకోలేకపోతుందని టీజేఎస్ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ ఆరోపించారు.గత ప్రభుత్వ అవినీతిని చట్టసభల్లో నిలదీస్తారనే భయంతోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టి ప్రొ. కోదండరాంను ఓడించారనని అన్నారు. కోదండరాంపై టిఆర్ఎస్ కుట్ర బహిర్గతమైందని తెలిపారు. ముందస్తు ప్రణాళికతోనే కోర్టుకు వెళ్లి ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా గవర్నర్ నామినేట్ చేసినప్పటికీ ప్రమాణస్వీకారం చేయకుండా టిఆర్ఎస్ కోర్టుకు వెళ్లి అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ తో పొత్తుతో పోటీ చేసిన జన సమితి ఒత్తు ధర్మంలో భాగంగా తీసేసదినేత ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తే ఇప్పుడేమో కోర్టును తప్పుద్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కుట్రలకు మేం భయపడం. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ అంతుతేలుస్తామని హెచ్చరించారు. కేసిఆర్ నీచ రాజకీయాలను నిరసిస్తూ తెలంగాణ జన సమితి కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, ప్రజా స్వామికవాదులు రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపవలిసిందిగా విజ్ఞప్తి చేశారు.

# మలక్‌పేట ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాబ్ మేళా




హైదరాబాద్ మేజర్ న్యూస్ :మలక్పేట్ నియోజకవర్గంలోని ఆఫీసర్ మెస్స్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓవర్సిస్ జాబ్ ఫెయిర్ ను స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల ప్రారంభించారు..ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల మాట్లాడుతూ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు... ఇంటర్వ్యూ లో సెలక్ట్ అయినవారికి ఐటీసీ అందించే 60రోజులు ఉచితంగా మల్టి స్కిల్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తెలంగాణ ఓవర్సిస్ మాన్ పవర్ కంపెనీ సహకారంతో యువతకు విదేశాల్లో ఉచితంగా ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ లు ఎం.ఐ.ఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చిలకలగూడా లోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ సామల హేమ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ, అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు అని సర్వజన హితం నా మతం అంటరాని తనాన్ని అంతః కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ తెలిపారు అని నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనాయుడు అని సామల హేమ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జలంధర్ రెడ్డి, ఓడియన్ శ్రీను, జాకీర్, మస్తాన్, శంకర్, గౌడ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సైదాబాద్ డివిజన్లోని రెడ్డి బస్తీలో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సమ్ రెడ్డి సురేందర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కావు అరుణ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, గుర్రం జైపాల్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు నిరంజన్ యాదవ్, కార్యదర్శి ముద్దం శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు వినోద్ గౌడ్, పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి అన్నారు.మంగళవారం సైదాబాద్ డివిజన్లోని రెడ్డి బస్తీలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, పరమేష్, మాదరి, జ్యోతి, శ్రీరామ్, మధు, హరి, నవీన్, భాస్కర్, మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## 'బస్తీవాసులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కేటాయించాలి'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీవివేకానంద నగర్ బస్తీకి సంబంధించిన 23 దళిత పేదల ఇళ్ళను ముషీరాబాద్ తహసిల్దార్ ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో అన్యాయంగా అక్రమంగా కూల్చారని పేర్కొంటూ గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ హైదరాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సుమారు 45కుటుంబాలు వీధిన పడ్డాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు.ఇది అప్రజాస్వామిక చర్య అని ,పేదలకు అండగా ఉండి పోరాటం చేస్తామని కార్పొరేటర్ పావని పేర్కొన్నారు. 23డబల్ బెడ్‌రూం ఇళ్ళను తక్షణమే బాధతులకు అందజేయాలని కలెక్టర్‌ను ఆమె కోరారు.1952నుండి బస్తీలో నివాసం ఉంటున్న కుటుంబాలు నేడు ఏమీ మిగిల్చుకోకుండా అన్నీపోగొట్టుకుని వీధిన పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో ఈ వివరాలను తెలిపారు.మానవతాదృక్పథంతో ఆలోచించి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ కలెక్టర్‌ను కోరారు.

# వ్యవసాయం, బయో-రిఫైనరీ కోసం ఏఐలో అత్యాధునిక పరిశోధనలను చేసేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించిన కెఎల్‌హెచ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ కి చెందిన కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీ (పిజెటిఎస్ఎయు)తో అవగాహన ఒప్పందం (ఎంఒయు)పై సంతకం చేసింది. దీనిలో భాగంగా వ్యవసాయం, బయో-రిఫైనరీ కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) లో అత్యాధునిక పరిశోధనలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ భాగస్వామ్య కార్యక్రమం వ్యవసాయ రంగంలోని సవాళ్లను పరిష్కరించడానికి, స్థిరమైన భవిష్యత్తు కోసం వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి రెండు ప్రముఖ సంస్థలను ఒకచోట చేర్చింది.అవగాహన ఒప్పందం వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా వ్యూహాత్మక సహకారాన్ని వివరిస్తుంది. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో పైన పేర్కొన్న అంశాలలో సహకార పరిశోధన కోసం రెండు సంస్థలు సైన్స్ టెక్నాలజీ విభాగం, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ వంటి ఫండింగ్ ఏజెన్సీలకు ఉమ్మడి ప్రతిపాదనలను సమర్పించనున్నాయి. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీ యొక్క నైపుణ్యాన్ని కలపడం ద్వారా, మేము వ్యవసాయ రంగంలో స్థిరమైన మార్పులను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు.ఈ సహకార ప్రయత్నం పరిశోధనా నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి మరియు సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపడానికి రెండు సంస్థల భాగస్వామ్య దృష్టితో సమలేఖనం చేయబడింది. కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామకృష్ణ తో పాటుగా రీసెర్చ్ డెవలప్‌మెంట్, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ గుండెకారి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గౌతమ్, ఫ్యాకల్టీ సభ్యులు క్యాంపస్‌లో విద్యార్థులు, ఆలోచనలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహకరమైన, సహాయక పర్యావరణ వ్యవస్థను అందించడానికి ప్రయత్నిస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXVADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
G.W.O.P.No. 1 of 2024
BETWEEN:
Mora Kishore Reddy & Another ...PETITIONERS
AND
All concerned ...RESPONDENT
NOTICE
To,
All concerned
Please take notice that the Petitioners have filed a Guardian OP seeking to appoint Petitioner No. 1, Mora Kishore Reddy as guardian of his minor daughter Mora Sanjana Reddyagainst the respondent, the above case is posted on 16.02.2024 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble Court on16.02.2024 at 10:30 AM, either in person or through advocate, failing which the matter will be decided as per law. Hence this notice.
//BY THE ORDER OF THE HON'BLE COURT//
Date:- 31.01.2024
Hyderabad
**Mr. MAK Mukheed**
**Mr. Mohammed Asif**
**Ms. Vakalatunnisa**
Advocates
Office at : Flat No. 201, Maa Gayatri Plaza, Barkatpura, Hyderabad, Ph. 8790069195

# పిఎస్ఆర్‌కే భగవాన్ నమ్మకానికి ప్రతీక

- భగవాన్ స్నేహాన్ని జీవితంలో మర్చిపోలేను
- పీఎస్ఆర్‌కే భగవాన్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం
- మాట తప్పని మడమ తిప్పని నేపథ్యం
- పిఎస్ఆర్‌కే భగవాన్ మంచి సమాజాన్ని కోరుకుంటాడు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజకీయ నేపథ్యం వినూత్న శైలి
- ప్రజలు నమ్ముకున్న నాయకుడు హ్యాట్రిక్ సాధించాడు
- భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పీఎస్ఆర్‌కే భగవాన్





హైదరాబాద్, మేజర్ న్యూస్: నమ్మకమైన స్నేహం దైవానికి ప్రతిరూపంగా ఉండే పీ ఎస్ ఆర్ కే భగవాన్ ను తాను జీవితంలో మర్చిపోలేనని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచిన మాధవరం కృష్ణారావు పీ ఎస్ ఆర్ కే భగవాన్ స్వగృహానికి వెళ్లి ఆయనకు పూర్తిగా మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పి ఎస్ ఆర్ కే భగవాన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనకు పి ఎస్ ఆర్ కే భగవాన్ 30 ఏళ్లుగా పరిచయమని ఆయన తత్వం చిన్నపిల్లవాడిలా ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ సమాజానికి సేవలు అందించే గొప్ప గుణమున్న మహోన్నత మానవతా మూర్తి పి ఎస్ ఆర్ కె భగవాన్ అన్నారు. తన రాజకీయ ఎదుగుదలలో పీ ఎస్ ఆర్ కే భగవాన్ కృషి ఎంతో ఉందని అన్నారు. భగవాన్ ఈ జన్మలో తనకు మిత్రుడు అయినందుకు గర్వపడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిరునవ్వులతో అనడం విశేషం. భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్ మాట్లాడుతూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంత ఎదిగినా ఒదిగివుండే నేపథ్యమని ప్రశంసించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తారన్నారు. ఉదయం 6 గంటలకే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకునే నాయకుడు బహుశా దేశంలో మరే రాష్ట్రంలో ఎవరు ఉండరు కావచ్చు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజు, ఆంధ్రా బ్యాంకు మాజీ డైరెక్టర్ పరస పరమేశ్వరరావు, రిటైర్డ్ ఎస్పీ అడ్డాల వెంకటరత్నం, నూకల సరపారావు నాయుడు, డాక్టర్ మదన్మోహన్ రావు, వసంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎయిర్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై ఈశ్వర్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ బిల్డర్ సుదర్శన్ రావు, హైకోర్టు న్యాయవాది కృష్ణ, వడ్డేపల్లి ఎన్ క్లేవ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జగదీష్, రాజా, పున్నారావు నాయుడు, సత్తిబాబు, ఎంవి రావు, కాశి, భాస్కరరావు, చీదెల శ్రీనివాస్, సాంబశివరావు, చందు శ్రీనివాస్, తాతవర్తి సుధీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న దేవులపల్లి అమర్ రచన మూడు దారులు పుస్తక పరిచయ సభ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రచించిన.. మూడు దారులు.. పుస్తక పరిచయ సభ హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నారు. ఈ పుస్తకం ఆవిష్కరణ సభ విజయవాడలో జనవరి 27వ తేదీన నిర్వహించారు. న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక రూపా పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఇదే పుస్తకాన్ని అమర్ ఇంగ్లీషులో కూడా రచించారు. ఇంగ్లీషు పుస్తకం న్యూఢిల్లీలో జనవరి 16న ఆవిష్కరించారు. పుస్తక పరిచయ సభకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జె. చలమేశ్వర్ ముఖ్య అతిథి. సీనియర్ పాత్రికేయులు కల్లూరి భాస్కరం, మూడు దారులు పుస్తకాన్ని సమీక్షిస్తారు. **మూడు దారులు పుస్తకం గురించి:** వైఎస్ రాజశేఖరరెడ్డి, ఎన్ చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... ప్రజాసేవలో వీరివి భిన్నమైన దారులు. తెలుగునాట రాజకీయాలపై తమదైన ముద్ర వేసిన నేతలు వీరు. ఈ ముగ్గురూ రాజకీయాల్లో ఎంచుకున్న దారుల గురించి, అనుసరించిన పద్ధతుల గురించీ విశ్లేషిస్తుందీ పుస్తకం. నలభయ్యేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై తమదైన ముద్ర వేసిన ఎందరో నాయకులను అతి దగ్గరగా చూసిన రచయిత, తన అనుభవాన్నంతా మేళవించి రాసిన మూడు దారులు, నాయకుల రాజకీయ క్రీడలను, అధికారం కోసం వెన్నుపోట్లకు సైతం వెనుకాడని వారి తెగింపును కళ్ళకు కడుతుంది. ముఖ్యంగా చంద్రబాబు చేసిన వైస్రాయ్ కుట్ర పాఠకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. తెలుగు రాష్ట్రాల ఆవిర్భావం మొదలు, విలీనం, విభజన వంటి పరిణామాలు, వాటి వెనుక ఉద్యమాలు, రాజకీయాలను రచయిత సాధికారికంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీని రెండవ సారి చీల్చి కాంగ్రెస్ (ఐ) అనే కొత్త రాజకీయ పార్టీని 1978 లో ఇందిరాగాంధీ ఏర్పాటు చేయడం మొదలుకుని 2014లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన వరకూ అనేక పరిణామాలను, అందుకు కారణమైన నేతల వైఖరిని విపులంగా చర్చించింది ఈ పుస్తకం. గడచిన నలభయ్యేళ్లలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ ను పాలించిన మర్రి చెన్నారెడ్డి మొదలుకుని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వరకూ 11 మంది ముఖ్యమంత్రులతోపాటు ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చోటు చేసుకున్న సంఘటనలపై రచన విశ్లేషణాత్మకంగా సాగింది. పుస్తకం చదువుతున్నంతసేపూ రాజకీయ వేదికపై ఉత్కంఠభరితమైన తెలుగు సినిమా చూస్తున్నట్టుగా ఉంటుంది.

## అలుపెరుగని యోధుడు ఎమ్మెల్యే కేపీ వివేకానంద : కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని యోధుడిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద కృషి నిరంతరం కొనసాగుతుందని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ కు చెందిన భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు, డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 85,576 ఓట్ల భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించినందుకు ఎమ్మెల్యే వివేకానందును శాలువాలు, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు యెలిగేటి అమర్ నాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు కటకం నాగేందర్, ప్రధాన కార్యదర్శి భోగ కోటేశ్వర్, కోశాధికారి గాడిపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## బాడీ బిల్డింగ్ పోటీలలో విజేతగా క్రాంతికుమార్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బండ్లగూడ చంద్రాయణగుట్టలోని క్లాసిక్ ఫిట్‌నెస్‌లో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలలో బోరబండ రహ్మత్‌నగర్‌లోని ఎర్నాల్డ్ జిమ్‌కు చెందిన క్రాంతికుమార్ 55 కేజీల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి బహుమతిని కైవసం చేసుకొని విజేతగా నిలిచాడు. ఎర్నాల్డ్ జిమ్ ట్రైనర్ అమన్ ఆధ్వర్యంలో ఇంతటి నైపుణ్యత కనబరిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని అమన్ అన్నారు. మునుముందు క్రాంతికుమార్ మరింత ప్రతిభను కనబరచి మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ఎర్నాల్డ్ జిమ్‌లోని శిక్షణ పొందుతున్న తోటి స్నేహితులు, స్థానికులు క్రాంతికుమార్‌ను అభినందించారు.

## సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ ఉచితంగా హెల్మెట్ పంపిణీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ చౌరస్తాలో సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ లేకుండా రోడ్డుపై ప్రయాణించిన ద్విచక్ర వాహనాలను నిలిపి పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. హెల్మెట్ లేకుండా ప్రయాణించిన ద్విచక్ర వాహనాలకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనాల నడపబోమని వారి నుండి ప్రతిజ్ఞ తీసుకున్నారు. రోడ్డు భద్రతను పెంపొందించేందుకు ఇలాంటి డ్రైవ్ ను కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలి. కారు డ్రైవింగ్ చేసే సమయంలో కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలి. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నడపకూడదని. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చెయ్యొద్దని. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింహ నాయక్ ట్రాఫిక్ ఎస్ఐలు వెంకటప్ప ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు...

## సిఐ రవికుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మిట్టకంటి సత్తిరెడ్డి

### రైతు బజార్ కార్మికులతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మిట్టకంటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను టీఆర్ఎస్ ఉద్యమ నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వనస్థలిపురం రైతు బజార్ ప్రాంతంలోని తోపడు బండ్ల వ్యాపారులతో కలిసి వెళ్లిన మిట్టకంటి సత్తిరెడ్డి సిఐకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. వనస్థలిపురం ప్రాంతంలో శాంతిబద్రతల పరిరక్షణతో పాటు కాలనీల వాసుల సమస్యల పరిష్కారం కోసం తగిన కృషి చేయాలని ఈ సందర్భంగా సిఐ రవికుమార్‌ను కోరినట్లు మిట్టకంటి సత్తిరెడ్డి తెలిపారు.

# హాలిడే మార్ట్ 2024ను ప్రవేశపెట్టిన సదరన్ ట్రావెల్స్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగంలో దేశంలోని ప్రముఖ సంస్థలలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ అతిపెద్ద డిస్కౌంట్ సేల్ హాలిడే మార్ట్ 2024 ను ప్రవేశపెట్టింది ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఆపరేషన్ హెడ్ రామారావు, ఎజిఎం కాశీస్ జిఎం శ్రీనివాసరావు శ్రీ చరణ కమ్యూనికేషన్ ఎండి శ్రీనివాస్ గుప్తా లు గ్రాండ్ హాలిడే మార్ట్ రోడ్ షో బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ గ్రాండ్ హాలిడే మార్ట్ రోడ్ షోను 2 నుండి 4 ఫిబ్రవరి 2024 వరకు దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నిర్వహించనుంది. ఈ సంవత్సరం హాలిడే మార్ట్ సందర్భంగా, సదరన్ ట్రావెల్స్ అంతర్జాతీయ మరియు దేశీయ యాత్రలపై భారీ డిస్కౌంట్ లు మరియు అద్భుతమైన బహుమతులను అందిస్తోంది. తమ యాత్ర బుకింగ్ పై వెండి నాణెం, 40,000 వరకు నగదు డిస్కౌంట్ అంతర్జాతీయ యాత్రలు బుకింగ్ తో పాటు ఉచిత దేశీయ యాత్రను పొందగలరు, ఏదైనా యూరప్ యాత్ర బుకింగ్పై ఉచిత అయోధ్య యాత్రను అందిస్తుంది. గత సంవత్సర హాలిడే మార్ట్కు లో వచ్చిన అద్భుతమైన స్పందన తర్వాత, సదరన్ ట్రావెల్స్ దేశీయ మరియు అంతర్జాతీయ యాత్రల ధరలను తగ్గించింది ఈ సంవత్సరం కూడా అదే స్పందనను ఊహించడం ద్వారా కంపెనీ టిక్కెట్లను కూడా ముందే కొనుగోలు చేసింది. హాలిడే మార్ట్ లక్కీ డ్రా బొనాంజా సదరన్ మహా ధమాకా లక్కీ డ్రా ఈ సంవత్సరం సదరన్ ట్రావెల్స్ 2 లక్కీ డ్రాలను ప్రారంభించింది హాలిడే మార్ట్ లక్కీ డ్రా బొనాంజా సదరన్ మహా ధమాకా లక్కీ డ్రా. హాలిడే మార్ట్ లక్కీ డ్రా బొనాంజా మీకు అయోధ్య యాత్ర ను, విమాన టికెట్స్ తో బంగారు నాణేలు, ల్యాప్టాప్లు,ఎల్ఈడి టీవీలు స్మార్ట్ ఫోన్ మరియు స్మార్ట్ వాచీలు ఉచితంగా గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది. సదరన్ మహా ధమాకా లక్కీ డ్రా లో మీరు 2024 - 2025 ఆర్థిక సంవత్సరం చివరి నాటికీ కియా కార్, బైక్, బంగారు నాణేలు, సింగపూర్ అంతర్జాతీయ యాత్ర, ఐఫోన్, ల్యాప్ టాప్లు, ట్యాబ్ లు, స్మార్ట్ వాచీలు మరియు మరెన్నో బహుమతులతో సహా 25+ మెగా బహుమతులను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది సదరన్ ట్రావెల్స్. హాలిడే మార్ట్ సమయంలో బుక్ చేసుకున్న యాత్రికులు రెండు లక్కీ డ్రాలకూ అర్హులు. దేశవ్యాప్తంగా మా హాలిడే మార్ట్ను ను హైదరాబాద్, కూకట్పల్లి, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, గుంటూరు, ఒంగోలు, భీమవరం, హిందూపూర్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూర్, కోల్కతా మరియు న్యూఢిల్లీ లలో సందర్శించవచ్చు వివరణాత్మక సమాచారాన్ని పొందవచ్చు. హాలిడే మార్ట్ సేల్ సమయంలో, యాత్రికులు నచ్చిన ఏదైనా టూర్ ప్యాకేజీని తగ్గింపు ధరతో, ప్యాకేజీ మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేకుండా బుక్ చేసుకోవచ్చు. కేవలం 5000/- టోకెన్ అడ్వాన్సుతో పొందగలరు. ఈ వ్యవధిలో కస్టమర్లు హాలిడేమార్ట్ అందించిన అదే ధరను కలిగి ఉంటారు మరియు డిసెంబర్'2024 వరకు బుక్ చేసుకున్న ఏవైనా టూర్లకు టోకెన్ మొత్తం సర్దుబాటు చేయబడుతుంది. గత ఏడాది కంటే ఏ కంపెనీ అయినా ధరలను తగ్గించడం చరిత్రలో చాలా అరుదు. మేము చాలా పర్యటనలలో ధరలను తగ్గించాము. అని సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ కృష్ణ మోహన్ తెలిపారు.

## మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మాదాపూర్,మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మాగాంధీ 73వ వర్ధంతి సందర్భంగా మాదాపూర్ లోని స్వాతి హై స్కూల్ ఆవరణలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వరంలో బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలు ఒకటేనని, చాటి చెప్పిన మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీ సత్యం,అహింసలను సిద్ధాంతాలుగా మలచుకొని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహాలను ఆయుధాలుగా చేసుకొని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించి, భరత మాతకు విముక్తి కలిగించిన మహోన్నతుడు గాంధీ అని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ అనేక మంది అమరులైన అమర వీరులందరి సంస్మరణార్థం మన దేశం యావత్తు కూడా, జాతీయ అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా గాంధీ వర్ధంతిని నిర్వహించుకొంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ .ఫణికుమార్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు,



పాలం శ్రీను, శ్రీమతి చంద్రిక, బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ : చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ ఆని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చూన్ను పాషా అన్నారు.మూసా పేట లోని వార్డు కార్యాలయం సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మూసా పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాష ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్, మూసా పేట డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్ , నాయకులు కేబుల్ శీను, నర్సింహా యాదవ్ , నర్సింగ్, రాచమల్ల శేఖర్ గౌడ్, ఎ . వెంకటేష్ యాదవ్ , వెంకటేష్ యాదవ్ , భాస్కర్, స్వరూప, కరెమ్మ, పాండు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ స్పాట్లో చాయ్ తాగిన ఎమ్మెల్యే దానం నాగేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సామాన్యుడిలా ఎమ్మెల్యే దానం నాగేందర్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ఆహ్వానం మేరకు లక్కీ స్పాట్ టీ స్టాల్ లో మంగళవారం చాయ్ తాగారు. తెలుగు అకాడమీ పక్కనే ఉన్న టీ స్టాల్ లో స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సేవించారు. తాను కూడా ప్రజా ప్రతినిధి కాక మునుపు ప్రజల్లో తిరుగుతూ చిన్నచిన్న టీ స్టాల్ లో టీ తాగే వాడిని... ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే అందరికీ పేరుపేరునా చాయ్ తన చేతులు మీదుగా ఇవ్వడం ఆసక్తిని కలిగించింది. ఈ సందర్భంగా టీ స్టాల్ యజమాని దానం నాగేందర్ ను సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రస్తుత రోజుల్లో చోటా మోటా నాయకులు ఫుట్పాతులపై చాయ్ తాగాలంటే నామోషీ పడుతుంటే.... ఎటువంటి భేషజాలు లేకుండా ఎమ్మెల్యే తన షాపులో టీ తాగటం సంతోషకరమని అన్నారు. అందుకే సామాన్యులతో కలిసిపోయే దానం నాగేందర్ అంటే తాము ప్రత్యేక అభిమానాన్ని చూపుతామని వెల్లడించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ల ప్రచారాన్ని టీ స్టాల్ నుంచి ఎమ్మెల్యే ప్రారంభించాడని పలువురు చలోక్తి విసిరారు.. దీంతో అందరూ నవ్వి... అక్కడ నుంచి నిష్క్రమించారు.

## గాంధీజీ సేవలు చిరస్మరణీయం : సత్యం శ్రీరంగం





కూకట్ పల్లి మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ భారతదేశానికి అందించిన సేవలు చీరస్మరణీయమైనవని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. జాతి పిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి రోడ్ నెంబర్ వన్ లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి నియోకజవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం గాంధీ విగ్రహానికి పూలమాలయ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారత దేశ చరిత్రను తిరగరాసి, భారత దేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి మన మహాత్ముడు అని తెలిపారు. సత్య గ్రహ దీక్ష చేసి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేసిన మహాత్ముడు అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పించి సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. మహాత్ముడి సిద్ధాంతమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కేపీహెచ్ బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, సాదు ప్రతాప్ రెడ్డి, ఫణి కుమార్, ప్రకాష్ ముదిరాజ్, రంగ స్వామి, శివ, బాలరాజు, మహిళా అధ్యక్షులు మారుతి, రజిత, భారతమ్మ, జోజమ్మ, జ్యోతి, సంధ్య, కర్రెమ్మ, వాణి, బుజ్జి, అనిత, శ్యామల కుమారి, పవన్, ఉదయ్, శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ హరి నగర్ అబ్బాసాయ అపార్ట్మెంట్ దగ్గర 85 లక్షల వ్యయంతో సిసి రోడ్డు మరియు సాగర్ లాల్ హాస్పిటల్ దగ్గర కోటి 20 లక్షల వేంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ముషీరాబాద్ ముఠాగోపాల్ , స్థానిక కార్పొరేటర్ రవి చారి, బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ ముఠా జై సింహా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు శంకర్ ముదిరాజ్, కార్యదర్శి దామోదర్ రెడ్డి, ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కేశవపురం అరుణ్, డేవిడ్ రాజ్, కొండమడుగు మధు, కోకా నవీన్, రజనీకాంత్, నీలాదేవి, విజయ్ కిరణ్, వెంకటేష్, మంజుల, గీతారెడ్డి, సత్యనారాయణ, నాగులు, భాను, వెంకటేశం జిహెచ్ఎంసి డి ఈ గీత తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్‌లో నేరుగా ప్రవేశాలు

- ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.11.50 లక్షలే.. ● యూనివర్సిటీ హబ్ భాగస్వామ్యం ప్రకటించిన యూనివర్సిటీ,

హైదరాబాద్, మేజర్ న్యూస్: దాదావు ఒక శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ప్రఖ్యాత విద్యాసంస్థ ద యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ హైదరాబాద్ నుంచి విద్యార్థులను నేరుగా తీసుకోబోతోంది. కెంటకీ రాష్ట్రంలోని లూయివెల్ నగరం నడిబొడ్డున ఉన్న ఈ విద్యాసంస్థ ప్రతినిధులు హైదరాబాద్లోని హోటల్ ఆదిత్య పార్క్లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. నాణ్యమైన విద్యకు పేరెన్నికగన్న యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు ఇష్టమైన గమ్యస్థానంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్న తమ ప్రణాళికలో భాగంగానే హైదరాబాద్కు వచ్చారు. విస్తృఎతమైన అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ కోర్సులతో ప్రతి ఒక్క విద్యార్థికి ఉండే ఆకాంక్షలను నెరవేర్చాలని, ముఖ్యంగా భారతదేశం నుంచి వచ్చేవారిపై దృఎష్టిపెట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆప్ లూయివెల్కు చెందిన డాక్టర్ పాల్ హఫ్మన్ మాట్లాడుతూ, మా విద్యాసంస్థ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు దిక్సూచిలాంటిది. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సులతో మేం విభిన్నమైన విద్యార్థులను, ముఖ్యంగా భారతీయులను ఆహ్వానించేందుకు ఉత్సాహంగా ఉన్నాం. నాణ్యమైన విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడకుండానే ఫీజులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మా ఎంఎస్ ఇంజినీరింగ్ కోర్సులకు ప్రభుత్వ ట్యూషన్ ఫీజులను మేం అర్హులైన విద్యార్థులకు అందిస్తున్నాం. ఈ కార్యక్రమం కింద విద్యార్థులు ఎన్ని క్రెడిట్లు అన్నదాంతో సంబంధం లేకుండా, సంవత్సరానికి కేవలం 13,800 డాలర్లు (సుమారు రూ.11.50 లక్షలు) ట్యూషన్ ఫీజు కడితే సరిపోతుంది. అంటే, ఒకవేళ విద్యార్థి ఎవరైనా ఒకే విద్యా సంవత్సరంలో మొత్తం క్రెడిట్లు పూర్తిచేయగలిగితే, వాళ్లు ఈ మొత్తంతోనే మొత్తం ఎంఎస్ ఇంజినీరింగ్ కోర్సు



పూర్తిచేయొచ్చు. దీనివల్ల విద్యార్థులకు ఉన్నతవిద్య మరింత అందుబాటులోకి రావడమే కాకుండా, పారదర్శకమైన, తక్కువ ఖర్చు కలిగిన విద్యను విద్యార్థులకు అందించడం వీలవుతోందని తెలిపారు. కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, బయో ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్స్ ఇంజనీరింగ్ మొదలైన వాటిలో ఎంఎస్తో యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ తన అంతర్జాతీయ డ్రైవ్ను ప్రారంభించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రఖ్యాత అంతర్జాతీయ సేవా భాగస్వామి యూనివర్సిటీ హబ్తో కలిసి, ముఖ్యంగా బిజినెస్, ఇంజనీరింగ్, నర్సింగ్, పబ్లిక్ హెల్త్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రవేశాలను క్రమబద్ధీకరించాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకుంది. శక్తివంతమైన నగరం లూయివెల్లో ఉన్న ఒక విశ్వవిద్యాలయంగా, మా విద్యార్థులకు డైనమిక్ బిజినెస్, టెక్నాలజీ ల్యాండ్ స్కేప్ పరిచయం చేయడానికి సంతోషిస్తున్నాము. వారి విద్యా ప్రయాణానికి గణనీయమైన సహకారం అందిస్తున్నామని డాక్టర్ పాల్ హాఫ్మన్ అన్నారు. యూనివర్సిటీ హబ్ సహకారంతో, యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ భారతదేశంలో అనేక స్పాట్ అడ్మిషన్స్ ఈవెంట్లను నిర్వహిస్తుంది. ఇది విద్యార్థులు, వారి కుటుంబాలకు అకడమిక్ ఆఫర్ల గురించి తెలుసుకోవడానికి, ప్రవేశాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయ నాయకత్వంతో కలవడానికి అవకాశాన్ని అందిస్తుంది. మొదటి స్పాట్ అడ్మిషన్స్ కార్యక్రమం ఫిబ్రవరి 1న అమీర్పేట లోని ఆదిత్య పార్క్ హోటల్లో జరగనుంది. యూనివర్సిటీ ఆఫ్ లూయివిల్లె వారి విద్యా, వృఎత్తి పరమైన వురోగతికి ఎలా మార్గం సుగమం చేస్తుందో తెలుసుకోవడానికి అర్హత కలిగిన విద్యార్థులతో మొదటి అడుగు వేయిస్తుందని,యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ ప్రవేశాల ప్రక్రియపై యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్లో ఇంజినీరింగ్ కోర్సులకు నాణ్యత-ఖర్చు నిష్పత్తి గురించి ఆయన తెలిపారు. దాంతోపాటు వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు స్కాలర్షిప్లు కూడా ఉన్నాయన్నారు. యూనివర్సిటీ హబ్ సేవలన్నీ పూర్తిగా ఉచితమేనని డాక్టర్ పల్లా తెలిపారు. విశ్వవిద్యాలయ ఎంపిక, ప్రయాణ ఏర్పాట్లు, మాస్టర్స్ డిగ్రీ చేయడం వరకు ప్రతి అడుగులోనూ తమ సంస్థ పూర్తి మద్దతు విద్యార్థులకు ఉంటుందన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్తో తమ భాగస్వామ్యం విద్యార్థులకు ఒక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకునే అవకాశం కల్పిస్తుందని చెప్పారు. తద్వారా యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ వారి అంతర్జాతీయ విద్యా సహకారం మరింత పెంపొందుతుందని తెలిపారు. ఇక్కడి కోర్సుల తాజా సమాచారం,ఇతర అప్డేట్ల కోసం యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ లేదా యూనివర్సిటీ హబ్ వారి అధికారిక వెబ్ సైట్లు చూడొచ్చు,లేదా యూనివర్సిటీ హబ్ను నేరుగా సంప్రదించవచ్చు.

## ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సైదాబాద్ డివిజన్లోని రెడ్డి బస్తీలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సమ్ రెడ్డి సురేందర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కావు అరుణ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, గుర్రం జైపాల్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు నిరంజన్ యాదవ్, కార్యదర్శి ముద్దం శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు వినోద్ గౌడ్, గౌలికర్ ఆశిష్ పాల్గొన్నారు...



గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం చక్రిపురం కాలనీలోని గాంధీ విగ్రహానికి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు ఎస్ అశోక్,.సంయుక్త కార్యదర్శి ఎన్ జగన్మోహన్ రెడ్డి, సభ్యులు.జి మురళి.సంతోష్ గుప్తా.ఏ ఆంజనేయులు.వి బ్రహ్మాచారి.వెంకటేష్ గుప్తా.తదితరులు పాల్గొన్నారు

## ప్రజలంతా ప్రగతిని కాంక్షించి.. బీఆర్ఎస్ ను ఆదరించి.. భారీ మెజార్టీతో గెలిపించారు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించె అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా ప్రగతిని కాంక్షించి.. బిఆర్ఎస్ ను ఆదరించి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసి పలు శుభకార్యాలకు హాజరవాల్సిందిగా ఆహ్వానించారు. పలు కాలనీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలలో చేపట్టవలసిన అభివృఎద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన

# వాహన డ్రైవర్లపై కేసు నమోదు

### డ్రంక్ అండ్ డ్రైమ్ కేసుల్లో ఆరుగురికి శిక్ష
### బహదూర్ పురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్. కరుణా కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్ వురా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులపై నమోదుకగా, డ్రంక్ అండ్ డ్రై కేసులో ఏడుగురికి శిక్ష పడింది. బహదూర్ వురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరుణా కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతి లేని సమయంలో ఆరాంఘర్ వైవు నుంచి రెండు భారీ డీసీఎం వాహనాలు బహదూర్ వురా వైవు వస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించారు. ఉన్నతాధికారుల ఆదేశాను సారం ఆ రెండు భారీ డీసీఎంవాహనాలను పట్టుకొన్న బహదూర్ వురా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను పట్టుకొని వాటి డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. మరోవైవు బహ దూర్ వురా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా వారిని బహదూర్ వురా ట్రాఫిక్ పోలీసులు నాంపల్లిలోని ఏసీఎ ఎం కోర్టులో హాజరుపర్చాగా 6 గురికి శిక్ష పడగా వీరికి ఒక్కరికి 7 రోజుల శిక్ష, జరిమానా, ఐదుగురికి 4 రోజులు శిక్షతోపాటు జరిమానాను కోర్టు విధించింది.

# గాంధీజీ విగ్రహానికి నివాళులు

కాప్రా, మేజర్న్యూస్ : మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కాలని ప్రధాన కూడలిలో గల గాంధీజీ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు వూల వేసి నివాళులర్పించారు. . అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మా గాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితను స్మరించుకుని దేశ సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడు గాంధీజీ అని.అన్నారు గాంధీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సి ఉందన్నారు. గాంధీజీ ఆశయాల వెలుగులో ముందుకు సాగుతామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని, గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్, చిత్తనూరి శ్రీనివాస్, చంద్రమౌళి, సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్, నాల రమేష్, నాగమల్ల శ్రీనివాస్, చింత నర్సయ్య, నీల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అనంత రీహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన చిన్న జీయర్ స్వామి

**- కార్యక్రమానికి హాజరైన వైద్యరంగ ప్రముఖులు, - 75 పడకలతో కూడిన ఈ కేంద్రంలో సమగ్ర సేవలు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మానవ సేవే సర్వప్రాణి సేవ అని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. సోమవారం బేగంపేటలోని అనంత రీహాబ్ ట్రాన్సిషనల్ కేర్, పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణంగా మానవసేవే మాధవ సేవ అంటారు. కానీ ఎవరూ ఈ గ్రహం మీద నివసిస్తున్న ఇతర ప్రాణుల గురించి ఎవరూ ఆలోచించరు. మనుషులు మాత్రమే వైద్యుల వద్దకు, ఆస్పత్రులకు వెళ్తారు. ఇది ప్రకృాఎతి సహజంగా అందించిన డీటాక్స్ ప్రక్రియ. మనుషులుగా మనం ప్రకృాఎతిని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది అన్నారు. ప్రజలు ఎప్పుడూ ఒకేలా కాకుండా ఏదైనా విభిన్నంగా చేయాలి. మన పనిని నిరంతరం పరిశీలిస్తుండాలి, అప్డేట్ కావాలి. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం తరచు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న వైద్యులు, దాతలకు నేను కృాఎతజ్ఞతలు చెబుతున్నాను. సమాజంలో మహిళలు వైద్యశిబిరాలకు హాజరై, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. చాలామంది మహిళలు గర్భాశయ ముఖద్వార కేన్సర్ గురించి పట్టించుకోరు. అందుకే నేను వైద్యుల వద్దకు వెళ్లి పాప్స్మియర్ పరీక్షచేయించుకోవాలని గట్టిగా చెబుతుంటాను. రీహాబిలిటేషన్ కేంద్రాలు ఇప్పుడు చాలా అవసరం అన్నారు. హైదరాబాద్లో ఇవి క్రమంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. మంచి ఆహారం, సరైన వ్యాయామం అనేవి తక్కువ ఖర్చుతో కూడుకున్నవి, చికిత్సకు కూడా మంచిది. అవయవ దానం చాలామంచి ఆలోచన. కానీ, అది మీ శరీరంలోకి మరో డూప్లికేట్ను పంపడమే అవుతుందని ఆయన తెలిపారు. అనంత సహ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, రీహాబ్ థెరపీ అనేది మన తర్వాతి స్థాయికి సమాధానం లాంటిది. మేం రోగులను నేరుగా చేర్చుకోం. కేవలం ఆస్పత్రి నుంచి రిఫర్ చేస్తేనే తీసుకుని, మళ్లీ తిరిగి పంపుతాం..మా ఆస్పత్రిలో నెగెటివ్, పాజిటివ్ ఫెసిలిటీలు, అత్యాధునిక హైపర్బారిక్ ఆక్సిజన్ ఛాంబర్ లాంటివి కూడా ఉన్నాయి. అనంతలో ఉన్న సమగ్ర సేవలలో రీహాబిలిటేషన, ట్రాన్సిషనల్ కేర్, నొప్పి నివారణ, పాలియేటివ్ కేర్ లాంటివి ఉన్నాయి. క్రిటికల్ కేర్ ఫిజిషియన్లు, జనరల్ ఫిజిషియన్లు రోజంతా అందుబాటులో ఉంటారు. పాజిటివ్, నెగెటివ్ ప్రెషర్ రూమ్స్లో ఇన్ఫెక్షన్లకు ప్రత్యేక చికిత్సలు చేస్తారని వివరించారు. కార్డియాలజీ, రెస్పిరేటరీ, స్పోర్ట్స్ మెడిసిన్, న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్స్ లాంటి విభాగాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది ఫిజియోథెరపి స్టులు కూడా ఇక్కడ ఉన్నారు. 75 గదులు, ప్రత్యేక నిపుణుల బృాఎందంతో అనంత





అనేది దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద రీహాబిలిటేషన్ కేంద్రాల్లో ఒకటి. తీవ్రమైన, దీర్ఘకాలిక సమస్యలన్నింటికీ చికిత్స చేస్తూ సమగ్ర సంరక్షణ అందించాలన్నదే మా లక్ష్యం అని డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. ఇక్కడ ఒక డైటీషియన్ ఆధ్వర్యంలో ప్రతి రోగికీ ప్రత్యేకంగా ఆహార ప్రణాళిక కూడా అందిస్తారు.

అనంతలో రోగులకు అత్యుత్తమ సేవలు అందించేందుకు అత్యాధునిక మౌలిక వసతులు కల్పించాం. ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు ఆయా రంగాలకు చెందిన అత్యుత్తమ వైద్యులు మా దగ్గర ఉన్నారు. 75 పడకలతో, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వైద్యులు, సహాయక సిబ్బందితో సహా 125 మంది సిబ్బందితో కూడిన ఈ సదుపాయం ప్రస్తుతం వైద్య ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాన్ని పూడ్చాలని లక్ష్యంగా పెట్టుకుందని అనంత రీహాబిలిటేషన్ సెంటర్ర ప్రమోటర్ డాక్టర్ ఎంఎస్ ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, సన్షైన్ ఆస్త్రపి ఎండీ డాక్టర్ గురవారెడ్డి, డాక్టర్ వేదప్రకాష్, ఎంపీ టీజీ వెంకటేష్, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, మైహోం గ్రూప్ ఛైర్మన్ జూపల్లి రామేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ , మాదిగ ఉపకులాల ఫెడరేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**- ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కన్వీనర్ ఓరుగంటి ఆనంద్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాదిగ, మాదిగ ఉప కులాల సంఘాలన్నీ కలిసి మాదిగ మాదిగ ఉపకులాల ఫెడరేషన్ ను మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు బషీర్బాగులో నీ దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన కమిటీని పరిచయం చేశారు. ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, కన్వీనర్ ఓరుగంటి ఆనంద్, అడ్వైజర్ ఆరేపల్లి రాజేందర్ ,అధికార ప్రతినిధి పి వీరస్వామి, గౌరవ ఛైర్మన్ డాక్టర్ రాజమౌళి ,వైస్ ఛైర్మన్ గడ్డం యాదయ్య ,పవన్ కుమార్ ,కొమ్ము ప్రవీణ్, పశుపతి ,కో కన్వీనర్లు జున్ను భాస్కర్, గంధం రాములు ,శివకుమార్, దేవదాసు, నరసయ్యులుగా తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నూతన ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవం ,అవకాశాలు, సంక్షేమం కోసం ఈ ఫెడరేషన్ పనిచేస్తుందని వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు అవకాశాలను కల్పించకుండా ద్రోహం చేశాడని అన్నారు. ప్రధాని మోడీ పార్లమెంటులో వెంటనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, సంతు శిరోమణి గురు రవిదాస్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని, మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,నామినేటెడ్ పోస్టుల లో ప్రాధాన్యత కల్పించాలని, లిడ్ క్యాప్ భూములను లీడ్ క్యాప్ కార్పొరేషన్ కు కేటాయించి పునరుద్ధరించాలని ,టిఎన్ సదా లక్ష్మీ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ఏర్పాటు చేయాలని, రెండు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో మాదిగ, మాదిగ ఉపకులాల గొంతుకగా, అమ్మడు పోని సంఘంగా పనిచేస్తామని ఛైర్మన్ చీమ శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దిబ్రూగఢ్‌లో 100 పడకల యోగా నేచురోపతి హాస్పిటల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:100 పడకల యోగా నేచురోపతి హాస్పిటల్ దిబ్రూఘర్‌లోని దిహింగ్ ఖమ్తీఘాట్‌లో ఏర్పాటు కానుందనీ, ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాలు, ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మతో కలిసి సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా నేచురోపతి ( సి ఆర్ ఐ వై ఎన్)కి శంకుస్థాపన చేశారు. ప్రకృాఎతి వైద్య ఆసుపత్రి గా యోగా నేచురోపతి సంప్రదాయ జ్ఞానం సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఆధునిక సాధనాల మధ్య శాస్త్రీయంగా చ ఉపయోగకరమైన సమ్మేళనాన్ని రూపొందించే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేసినట్టు వారు చెప్పారు. సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడితో దాదాపు 15 ఎకరాల (45 బిఘాలు) స్థలంలో ఈ సంస్థ అభివృాఎద్ధి చేయబడుతుందన్నారు. ఇది యోగా నేచురోపతి రంగంలో విద్య, నివారణ ఆరోగ్య సంరక్షణ పరిశోధనలలో బెంచ్‌మార్క్ ప్రమాణాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ అత్యాధునిక ఇన్‌స్టిట్యూట్ యోగా నేచురోపతిలో గ్లోబల్ ప్రమోషన్ మరియు రీసెర్చ్ కోసం అంతర్జాతీయ సహకార కేంద్రంగా పనిచేయడమే కాకుండా, సాక్ష్యాధారాల ఆధారిత పరిశోధన ద్వారా ప్రాథమిక అంశాలు, సాంప్రదాయ ఔషధం అభ్యాసాల యొక్క శాస్త్రీయ ధృాఎవీకరణపై దృాఎష్టి పెడుతుందని తెలిపారు.




## శత చండీయాగంలో పాల్గొన్న కృష్ణమాచారి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బల్కంపేట ఎల్లమ్మ సన్నిధిలో జరిగిన శత చండి యాగంలో అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాందూరి కృాఎష్ణమాచారి పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో జరిగిన యాగానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయ ఈవో నాగరాజు, ఛైర్మన్ సాయిబాబా గౌడ్, టీఎన్జీవో ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకురాలు హైమావతి లతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ , కాందూరి కృాఎష్ణమాచారి నీ శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రంలోని అర్చకులు, ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని ,ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రతి ఒక్కరికి కలగజేయాలని అమ్మవారిని వేడుకున్నట్లు కృాఎష్ణమాచారి వెల్లడించారు.

## మొబైల్ కంటిసంరక్షణ సేవలను ప్రారంభించిన డి.ఇ.షా ఇండియా



హైదరాబాద్ మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని లాభాపేక్ష లేని కంటి ఆసుపత్రి అయిన పుష్పగిరి విట్రియోరెటినా ఇన్‌స్టిట్యూట్ (పివిఆర్ఐ) సహ కారంతో సైట్‌సేవర్స్ ఇండియా మొబైల్ యూనిట్ కంటిపరీక్షలు చేయడం మరియు కళ్లద్దాలను సిఫారసు చేయడం వంటి అనేక రకాల కంటిసంరక్షణ సేవలను అందిస్తుంది. జూబ్లీహిల్స్‌లోని డి.ఇ.షా ఇండియా హైదరాబాద్ కార్యాలయంలో సంస్థ ఆపరేటింగ్ కమిటీ సభ్యులు ప్రసన్నకుమార్, పివిఆర్ఐగ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డా. విజయ్ కిరణ్ సర్వేపల్లి మొబైల్ యూని ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఇ.షా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, ఆపరేటింగ్ కమిటీ మరియు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కమిటీ సభ్యుడు చైతన్య గొర్రెపాటి మాట్లాడుతూ, మన సమాజానికి తిరిగి ఇవ్వడానికి మరియు వారితో సన్నిహితంగా ఉండటానికి మేం వివిధ సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాం అని సకాలంలో కంటి సంరక్షణ అనేది నివా రించగల దృాఎష్టి నష్టం కేసులను తగ్గించేందుకు తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో సైట్‌సేవర్స్ ఇండియాతో భాగస్వా మ్యం అయినందుకు మేం సంతోషిస్తున్నాం. అవసరమైన వారికి నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించడంలో మా ప్రయత్నాలు దోహదపడతాయని ఆశిస్తున్నాం అని అన్నారు. సైట్‌సేవర్స్ ఇండియా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, డి.ఇ.షా ఇండియా మద్దతుతో హైదరాబాద్‌లో మొబైల్ ఐహెల్త్ కేర్ యూనిట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని. యూనిట్‌లో అవసరమైన అన్ని కంటి సంరక్షణ పరికరాలను, శిక్షణ పొందిన సిబ్బందిని ఏర్పాటు చేసామని. ఇది హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలలో పర్యటించి క్లిష్టమైన కంటి ఆరోగ్య పరిస్థితులను ముందస్తుగా గుర్తించి నాణ్యమైన కంటి సంరక్షణకు చేరువ వుతుంది అని అన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం: బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మున్నూరు కావు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృాఎషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం, మున్నూరు కావులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కావు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృాఎషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు, మంగళవారం మధ్యాహ్నం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కావు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృాఎష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృాఎష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు కలిసి వచ్చి నాకు ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,

# సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరచాలి

### ఎమ్మెల్యే తలసాని




సనత్‌నగర్, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కూడా ఆసక్తి కనబర్చాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్ నగర్‌లోని స్పోర్ట్స్ గ్రౌండ్‌లో రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యానువల్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు మార్చ్ పాస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు బడిలో ఉపాధ్యాయులే తల్లిదండ్రులు అని, మంచి విద్యాబుద్ధులు చెప్పి విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్ది బంగారు భవిష్యత్‌ను అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాతి స్థానం ఉపాధ్యాయులదేననే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. విద్యార్థులు స్కూల్ నుండి ఇంటికి రాగానే సెల్ ఫోన్‌లలో నిమగ్నం అవుతారని, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని చెప్పారు. తమ ఖాళీ సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాల పట్ల దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వలన స్ట్రెస్ నుండి రిలాక్స్ కావచ్చుని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏ ఏ రంగాలలో ఆసక్తి ఉన్నదో గుర్తించి ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలలో సుమారు 1500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, అధ్యక్షులు అగస్టీన్, కార్యదర్శి సుధాకర్, కుతుబుద్దీన్, రావు, ప్రసాద్, ప్రశాంత్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో వీరశైవుల క్యాలెండర్ ఆవిష్కరణ



కాప్రా, మేజర్‌న్యూస్:కాప్రా వీర శైవ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను మంగళవారం కాప్రా విజయ హై స్కూల్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ శివమణి, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వీరశైవుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా సామూహిక కార్యక్రమాలు నిర్వహించేందుకు బసవ భవన్ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. వీరశైవ సాంప్రదాయం ప్రకారం వీరశైవులకు అవసరమైన ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, విజయ హై స్కూల్ కరస్పాండెంట్స్ కుప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, భద్రుద్దీన్, కెసిసి సంజీవరెడ్డి, బైరీ భాస్కర్ గౌడ్, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, శశి కుమార్, సమాజా అధ్యక్షుడు దేశాయి బండే గౌడ, వుల్లెం బాల్రాజ్, యావాపురం రవి, జ్ఞానేశ్వర్, శివానంద్, శంభు లింగం, మాన్కరి శివ, మఠం శివ కుమార్, రామ్ భద్రయ్య, భీమశంకర్, సిద్దేశ్వర్, గిరిజాపతి, భద్రయ్య, మహేష్, రంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్ లో మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావులతో కలిసి 21వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందినందుకు గానూ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్, పరిపాలన, పట్టణ ప్రణాళిక, హార్టికల్చర్, పారిశుద్ధ్యం, ఆరోగ్య పారిశుద్ధ్యం వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు, అదే విధంగా కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులు,వాటి పూర్తి, స్వచ్ఛ నిజాంపేట్ దిశగా చర్యలు, కాలనీలు, బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి, అదే విధంగా వీధి కుక్కల బెడద, ట్రాఫిక్ ఇబ్బందులు, దోమల ఫాగింగ్ చర్యలు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, రెవిన్యూ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, పోలీస్, ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు

### - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్: శాంతి, అహింస లనే ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ స్మరించుకున్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన సికింద్రాబాద్ లోని రోడ్ లో గల మాహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, నామన శేషుకుమారి, కిరణ్మయి, పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు టి.శ్రీహరి, శేఖర్, సంతోష్, కిషోర్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, మహేష్ , అబ్బాస్, వాసు, జనార్ధన్ తదితరులు గాంధీజీ కి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ఏపీ సీఐడీ పేరుతో ఐటీ కంపెనీ ఓనర్ కిడ్నాప్

- పక్కా ప్లాన్ చేసి, అమలు చేసింది కర్నూలు ఎస్ఐ సుజన్
- ఎనిమిది మందిని అరెస్టు చేసిన పోలీసులు
- మరో ఇద్దరు పరారీ




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సీఐడీ అధికారులమంటూ ఓ ఐటీ కంపెనీని బెదిరించి రూ. 10 లక్షలు కాజేసిన కేటుగాళ్లను మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన రాయదుర్గం పీయస్ పరిధిలోని గచ్చిబౌలిలో జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. గచ్చిబౌలిలో అజాయాడ్స్ అనే అమెరికన్ బేస్డ్ ఐటీ కంపెనీ ఉంది. దీన్ని దర్శన్, హరిప్రసాద్ అనే ఇద్దరు స్నేహితులు మరికొంతమందితో కలిసి నిర్వహిస్తు న్నారు. అయితే ఏపీ సీఐడీ అధికారులమంటూ సోమవారం కంపెనీలోకి పది మంది వచ్చారు. మీరు మీ కంపెనీ ద్వారా చాలామందిని మోసం చేశారంటూ ఫేక్ ఐడీ కార్డులను చూపించి, బెదిరింపులకు దిగారు. అనంతరం 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేశారు. కంపెనీ మేనేజ్‌మెంట్ టీంలోని దర్శన్, హరిప్రసాద్‌లను కిడ్నాప్ చేసి హోటల్‌కి తీసుకెళ్ళారు. అక్కడ పదిలక్షల రూపాయలను తమ ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయిం చుకున్నారు. డబ్బులు తీసుకున్న తరువాత వారిని వదిలేశారు. వారి నుంచి బయటపడిన వారిద్దరూ.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు.విచారణలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కంపెనీలో గతంలో పనిచేసిన రంజిత్ అనే మాజీ ఉద్యోగితో కలిసి 9 మంది ఏపీ సీఐడీ అధికారుల అవతారమెత్తారు. కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పనిచేస్తున్న సుజన్.. ఈ కుట్రలో కీలక పాత్ర పోషించాడు. ఈ మొత్తానికి పక్కా ప్లాన్ చేసి, అమలు చేసింది ఎస్ఐ సుజన్. డబ్బుల కోసమే ఎస్ఐ సుజన్ ఈ కిడ్నాప్ కేసులో కీలకపాత్ర పోషించాడు. ఇప్పటివరకు ఈ కేసులో ఎనిమిది మందిని అరెస్టు చేశాం.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు అని డీసీపీ తెలిపారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పురస్కారాలు కవి, రచయితలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తాయి

## ధర్మనిధి పురస్కారాల ప్రదానంలో వక్తల అభిప్రాయం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :80 సంవత్సరాల చరిత్రలో భాష,సాహిత్య వికాస సేవయే పరమావధిగా సారస్వత పరిషత్తు కృషిని కొనసాగిస్తున్నదని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. మంగళవారం పరిషత్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జరిగిన ధర్మనిధి సాహిత్య పురస్కార ప్రదానోత్సవం లో ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్య సేవలో దశాబ్దాలుగా కృషిని కొనసాగిస్తున్న సాహితీమూర్తులను సముచిత రీతిలో సత్కరిస్తూనే మరోవైపు ఈ తరానికి సృజనాత్మక సాహిత్య అధ్యయన శిబిరాలు నిర్వహిస్తూ రచనా నైపుణ్యాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. శాసన మండలి పూర్వ సభ్యుడు ఎం రామచంద్రరావు విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పరిషత్తు నిర్వహిస్తున్న పురస్కారాలు కవి, రచయితలకు ప్రోత్సాహం కలిగిస్తాయని తెలిపారు. భారతీయ సంస్కృతి ప్రతిబింబించే రచనలు చేయాలని రచయితలను కోరారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ ఇటీవల నిర్వహించిన బాలసాహిత్య సమ్మేళనం, యువ రచయితల సమ్మేళనానికి విశేషమైన స్పందన లభించిందని తెలిపారు.బూర్గుల రంగనాథరావు పురస్కారాన్ని కోటం చంద్రశేఖర్ కు , పద్మభూషణ్ డాక్టర్ కె. అంజిరెడ్డి పురస్కారాన్ని చంద్రశేఖర్ ఆజాద్ కు ,డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారాన్ని ఎం నారాయణ శర్మకు, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారాన్ని సమ్మెట ఉమాదేవికి, ఆచార్య మడుపు కులశేఖర రావు పురస్కారాన్ని దాస్యం సేనాధిపతికి, డాక్టర్ బి.ఎన్.శాస్త్రి పురస్కారాన్ని శ్రీరామోజు హరగోపాల్ కు, నారపరాజు రాఘవ సీత పురస్కారాన్ని డాక్టర్ ఎన్. అనంతలక్ష్మికి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పురస్కారాన్ని డాక్టర్ బెల్లి యాదయ్యకు ప్రదానం చేశారు. పురస్కారం కింద 5000 నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. , పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు ప్రసంగించారు.పరిషత్తు కార్యవర్గ సభ్యుడు రింగు రామ్మూర్తి పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు.

# సమస్యలు లేని డివిజన్‌గా మారుస్తా

**కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రజా అవసరాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేపట్టాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హస్తినాపురంలో సమస్యలు లేకుండా చేస్తానన్నారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి నుండి నిధులు మంజూరు చేయించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తానని తెలుపడం జరిగింది. కాలనీలలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, స్వామి రెడ్డి ,కర్నాకర్ రెడ్డి, బస్వారెడ్డి, రామకృష్ణారెడ్డి ,దేరంగుల కృష్ణ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమత ,మల్లేష్ గౌడ్ ,రాంచందర్ నాయక్ ,జానకిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

**– జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్‌పిటిసి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి గ్రామసభలే వేదిక అన్నారు.ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రణాళిక రూపొందించడం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల పరిపాలనలో సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు సమిష్టిగా కలిసి పనిచేసి కడ్తాల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ గడిచిన 5సంవత్సరాలలో ప్రస్తుత పాలకవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల సూచనల మేరకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతి పాలకవర్గం, సిబ్బంది సహాయ సహకారాలతో అనేక అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. కడ్తాల్ గ్రామాభివృద్ధికై పంచాయతి పాలకవర్గానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు



తెలుపుతున్నట్లు సర్పంచ్ వివరించారు. అనంతరం జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్‌లు గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పాలకవర్గసభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు మల్లయ్య, భిక్షపతి, కేశని మహేష్, దోనాదుల మహేష్, గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు భాస్కర్ రెడ్డి,లాయక్ అలీ, చందోజీ, క్యామ వెంకటయ్య, రామచంద్రయ్య, శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘన నివాళి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారతదేశానికి స్వాతంత్ర్య సాధించి పెట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కూకట్ పల్లి కి చెందిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయ్ కుమార్ గుప్తా తెలిపారు. మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ చేసిన సేవలను కొనియాడుతూ ఆయనను స్మరించుకున్నారు. అదే విధంగా దీనబంధు కాలనీలోని గ్లోబల్ మోడల్ హైస్కూల్లో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అవోప సభ్యులు వాన రఘువంషి ఏ. శ్రీనివాస్ డి. వెంకటేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.




ఇనార్బిట్ దుర్గం చెరువు వద్ద నిర్వహించిన 5కే రన్ లో పోటీ లో పాల్గొని బంగారు పదకాన్ని సాధించారు ప్రముఖ వ్యాపార వేత్త టి. శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తప్పని సరిగా శ్రద్ధ తీసుకోవాలి అని , లేకపోతే చిన్న వయసులో నే పలు అనారోగ్యాల భారిన పడే పరిస్థితి తలెత్తుతుంది అని తెలిపారు. వ్యాయామాన్ని క్రమం తప్పకుండా చేస్తూ సరైనా ఆహార నియమాలను పాటించడం వల్లే జీవితం సంతోషంగా ఉంటుందని తెలిపారు.సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# ప్రజాహితమే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): అనారోగ్యంతో బాదపడుతున్న పేదలు, అకాలమరణాలతో ఇంటిపెద్దను కోల్పోయిన అభాగ్యులకు అండగా నిలుస్తున్న ప్రజాహితమే లక్ష్యంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతున్నట్లు కడ్తాల్ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేసి ఆపదలో ఉన్నవారికి తనవంతు తోడ్పాటునందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో ప్రయాణీకుల సౌకర్యార్థం తన ట్రస్ట్ ద్వారా బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం జడ్‌పిటిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు , ప్రజాప్రతినిధులు జడ్‌పిటిసి దశరథ్‌నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అదే గ్రామంలో ఈనెల 29న సాయంత్రం మృతి చెందిన బక్కోజీ భిక్షపతి కుటుంబ సభ్యులను దశరథ్‌నాయక్ పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అంతకుముందు బస్‌షెల్టర్ భూమిపూజ అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నంతలో పరులకు సహాయపడాలన్న తలంపుతో తన కుమారుడి స్మారకార్థం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటుచేసి పేదలకు సహాయసహకారాలతో పాటు మండలంలోని గ్రామాలు, తండాలలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలుస్తామని దశరథ్‌నాయక్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, కడ్తాల్ , ఎక్వాయిపల్లి సర్పంచ్‌లు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, జంగం సుగుణ సాయిలు, రైతు సమన్వయసమితి కో – ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, ముత్యాలు, నాయకులు ఎర్రోళ్ల రాఘవేందర్, వెంకటేష్ ,చందోజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భముగా మంగళవారం మహాత్మ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ. అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడని ,సర్వజన హితం నా మతం...అంటరానితనాన్ని అంత: కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం అని జాతిపిత మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు . ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు శిరీష సోమశేకర్ రెడ్డి , దేవేందర్ రెడ్డి,పత్భుదాస్ నాయకులు కొత్త రామారావు, దన్ పాల్ రెడ్డి,పావనీ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్, తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్:

# వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**- సమస్యలు వివరించిన బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ - తొందరలోనే సమస్యలు పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి మంగళవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలోపర్యటించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ వాసులతో కలిసి బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్ గుప్తా ఎమ్మెల్యే సమస్యలను వివరించారు. ప్రధానంగా కాలనీలో నూతన యూజిడి డ్రైన్స్ మరమ్మతుల నిర్మాణం చేపట్టాలని కోరారు. కాలనీలోని పార్క్ నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. కాలనీలో 3తమెజారిటీగా మ్యాన్ హోల్స్ కుంగి పోయాయని వాటి ఎత్తు పెంచి అభివృద్ధి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తాను కాలనీలలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తాననన్నారు. యుజిడి వ్యవస్థ మెరుగుపరచడంతో పాటు దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో మహిళా భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం కోసం తన కృషి ఎల్లపుడు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు



చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్, ఖైసర్, వేములయ్యగౌడ్, పి.వి. నర్సింహ్మారావు, క్రాంతి, సంతోష్, అంజయ్య యాదవ్, కాలనీ అధ్యక్షులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

## సిఐటీయు నాయకులు చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఫిబ్రవరి 16వ తేదీన నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డిలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆటోనగర్ కార్మిక వాడలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కార్పోరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తు ప్రతిఘటనకు పూనుకోవాలని వారి వైఫల్యాలను ఇంటింటికి తీసుకువెళ్లి లక్షలాది కుటుంబాలకు వివరించాలని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకివచ్చి పది సంవత్సరాలు పూర్తయినా కూడా రైతాంగ, కార్మిక సంఘాలు, ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోయిందన్నారు. అచ్చే దిన్ ఆయేగా, విశ్వగురువు,ఆత్మ నిర్బర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలతో ప్రజలను మోసంచేస్తుందని వారు విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాల రాసేందుకు కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధాలను ఎండగడుతు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి, చంద్రమోహన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, లింగం, చంద్రశేఖర్, లక్ష్మయ్య, నరసింహ, లింగస్వామి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో నిజాయితీని చాటుకున్న కానిస్టేబుల్‌కు సన్మానం - ఏసిపి శంకర్ రాజు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్: డ్యూటీలో ఉండి ఇతర నిజాయితీని చాటుకున్న ఓ కానిస్టేబుల్ను పోలీసు ఉన్నదా అధికారులు సత్కరించి సన్మానం చేశారు.అన్నపూర్ణ అనే మహిళ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి చందా నగర్ కు ఆటోలో వెళ్తుండగా దారిలో రైత్ఫిల్ బస్సు స్టాండ్ వద్ద తన బ్యాగ్ పడిపోయింది.ఇది గమనించకుండా ఆమె వెళ్లి పోయింది.అక్కడే డ్యూటీ చేస్తున్న గోపాలపురం ట్రాఫిక్ కాన్స్టేబుల్ ప్రభు కు ఆ బ్యాగు దొరకగా అందులో 5 లక్షల రూపాయల విలువ చేసే బంగారు అభరణాలు మరియు పట్టు చీరలు కనపడ్డాయి.వెంటనే ఆ కానిస్టేబుల్ బ్యాగును పోలీస్ స్టేషన్లో అప్పజెప్పగా ఆమె అడ్రస్ కనుకొని ఆ బ్యాగును ఆమెకు అందజేయడం జరిగింది.కాన్స్టేబుల్ ఆ బ్యాగును తాను తీసుకొని ఉండక పోతే వేరే వాళ్ళు తీసుకొని తన బ్యాగు దొరికేది కాదు అని బాధితురాలు అన్నపూర్ణ అన్నారు.ఈ సందర్భంగాఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు .ఇట్టి విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏ సి పి శ్రీ.శంకర్ వెంటనే కానిస్టేబుల్ ప్రభును పిలిచి సత్కరించారు. ఎ.సి.పి. మాట్లాడుతూ ఎవరైనా డ్యూటీలో నిజాయితీని ప్రదర్శిస్తే వారికి ఎప్పుడును కూడా



గుర్తింపు ఉంటుంది అని చెప్పారు. ఈ సందర్భంగా శంకర్ రాజు కానిస్టేబుల్ ను అభినందించారుఇట్టి సన్మాన కార్యక్రంలో శ్రీ. సైదులు, ఇన్స్పెక్టర్ గోపాలపురం , సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సు వృత్తి సమాజంలో ఎంతో పవిత్రమైనది

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : నర్సు వృత్తి సమాజంలో ఎంతో పవిత్రమైనదని, ఆరోగ్య సంరక్షణలో అత్యంత కీలకమైనది నర్సింగ్ వృత్తి అని, దవాఖానలో వీరి సేవలు ఎంతో అవసరం. వైద్య వృత్తి ఎన్ని నూతన పోకడలో పోతున్నా.. ఎన్ని యంత్రాలు వచ్చినా.. వీరి సేవకు మాత్రం వెల కట్టలేమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ వైద్యురాలు డా. నవనీత శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. నేడు నిర్వహించే స్టాఫ్ నర్స్ లకు నియామక పత్రాలను అందజేసే కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.



# భారత్‌లోని ప్రధాన నగరాలలో యూఎస్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ ఈబీ 5 రోడ్డు షోలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : విదేశీ మూలధనాన్ని ఆకర్షించడం, ఉద్యోగాలను సృష్టించడం ద్వారా యూఎస్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా యూఎస్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ ఈబీ 5 రోడ్డు షోలు నిర్వహించనున్నామని యూఎస్ఐఎఫ్ ప్రెసిడెంట్ నికోలస్ ఏ మాస్ట్రోయిన్ని 3 తెలిపారు. భారత ఆర్థిక సంవత్సరం ఈ మార్చితో ముగియనుండడంతో భారతీయ పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రోడ్డు షోలు భారత్లోని ప్రధాన నగరాల్లో జరగనున్నాయని పేర్కొన్నారు. ఇది వీసా ప్రోగ్రామ్ చుట్టూ కేంద్రీకృతమై ఉంటుందన్నారు. 1990లో స్థాపించిన ఈబీ-5 ప్రోగ్రామ్ విదేశీ పెట్టుబడిదారులకు యూఎస్ లో శాశ్వత నివాసానికి ఒక మార్గం అన్నారు. అర్హత కలిగిన యూఎస్ వ్యాపారంలో కనీసం ఎనిమిది లక్షల ( 800,000) డాలర్లు పెట్టుబడి పెట్టవచ్చన్నారు. ఈ పెట్టుబడిదారులు తమకు, వారి జీవిత భాగస్వామికి, 21 ఏళ్లలోపు అవివాహిత పిల్లలకు గ్రీన్ కార్డ్ను పొందవచ్చని తెలిపారు. ఈ రోడ్డు షో ముందుగా ఢిల్లీలో ఫిబ్రవరి 11, 12 తేదీలలోనూ, అహ్మదాబాద్లో 13 నుంచి 15వ తేదీలలోనూ, ముంబయిలో 16 నుంచి 18వ తేదీలలోనూ, సూరత్లో 20 నుంచి 22వ తేదీలలోనూ, బెంగళూరులో 23, 24 తేదీలలోనూ, హైదరాబాద్లో 25 నుంచి 27వ తేదీలలోనూ చెన్నయ్ లో 28, 29వ తేదీలలోనూ ఉంటుందన్నారు. యూఎస్ గ్రీన్ కార్డ్ కోరుకునే భారతీయ పెట్టుబడిదారులకు సరైన ఎంపిక అవుతుందన్నారు. పెట్టుబడి ద్వారా శాశ్వత నివాసానికి ప్రత్యక్ష మార్గమన్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక కోసం సమగ్రమైన, ఆకర్షణీయమైన ఎంపికగా ఉంటుందన్నారు. ఈ రోడ్షోలో పెట్టుబడిదారులు, ఆయా కుటుంబాలను యూఎస్ఐఎఫ్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ అక్షత్ గుప్తాతో పాటు ఇమ్మిగ్రేషన్ అటార్నీని కలవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈబీ-5 వీసా దరఖాస్తు రుసుం 2024లో గణనీయంగా పెరుగనుందని తెలిపారు. ఈ రోడ్షో యునైటెడ్ స్టేట్స్లో తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలని చూస్తున్న వారికి ఒక పిలుపు అన్నారు.

# పోర్షే ఇండియా 2022లో 17 శాతం వృద్ధితో దాని బలమైన అమ్మకాలతో 2023 తో ముగింపు



హైదరాబాద్: మేజర్ న్యూస్: పోర్స్చే ఇండియా 2023లో 914 కొత్త వాహనాలను విక్రయించడం ద్వారా దాని ప్రారంభం నుండి అత్యుత్తమ రిటైల్ సంవత్సరాన్ని నమోదు చేసింది.ఇది 2022తో పోలిస్తే 17 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతకు ముందు సంవత్సరం 64 శాతం పెరుగుదలను అనుసరించింది.ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్తో పోర్స్చే యొక్క 75 సంవత్సరాలను జరుపుకున్న ఒక సంవత్సరాన్ని ముగించి, పోర్స్చే ఇండియా ఇప్పటి వరకు అత్యధిక సంఖ్యలో టైకాన్ డెలివరీలను రికార్డ్ చేయడం ద్వారా ఎలక్ట్రిక్ ఫ్యూచర్కు కట్టుబడి ఉండాలనే దాని ఉద్దేశాన్ని నెరవేర్చింది, అదే కాలంలో ఐకానిక్ 911 యొక్క రికార్డు 65 డెలివరీలతో దాని లెగసీ స్పోర్ట్స్ కూపే ఖాతాదారులు.2023 పోర్షే ఇండియాకు మరో బలమైన సంవత్సరం, ఇక్కడ ప్రతి మోడల్ అమ్మకాలు మా ప్రోత్సాహకరమైన ఫలితంలో ముఖ్యమైన కారకంగా ఉన్నాయి అని పోర్షే ఇండియా బ్రాండ్ డైరెక్టర్ మనోలిటో వుజిసిక్ అన్నారు.ఇది 2024కి మంచి బెంచ్మార్క్ను సెట్ చేస్తుంది, ఇది అనేక కొత్త ఉత్పత్తులను ప్రారంభించడాన్ని చూస్తుంది, అలాగే సాధ్యమైనంత ఉత్తమమైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి మా అచంచలమైన అంకితభావంలో భాగంగా మా రిటైల్ నెట్వర్క్కు మరింత విస్తరణను అందిస్తుంది.



పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ న్యాయవాదుల సంక్షేమం కోసం బార్ కౌన్సిల్కు రూ. 100/- కోట్లు మంజూరు చేయాలని, వెంటనే రూ. 100/- కోట్లు బదిలీ చేయాలని కోరుతూ తెలంగాణ ఛైర్మన్ మరియు బార్ కౌన్సిల్ సభ్యులు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి నీ సచివాలయంలో ఆయన ఛాంబర్లో కలిశారు. ముఖ్యమంత్రి కి న్యాయ వాదుల సమస్యలు నీ గురించి చర్చించారు .వెంటనే న్యాయ వాదుల మెడికల్ ఇన్సూరెన్స్ అందించడానికి ట్రస్ట్ డబ్బును విడుదల చేయడం తో పాటు ఇతర సంక్షేమ పథకాలతో పాటు జూనియర్ న్యాయవాదులకు రూ. 5000/- స్టైఫండ్ ఇవ్వాలని అభ్యర్థించారు. తమ అభ్యర్ధనల పట్ల సీఎం సానుకూలంగా స్పందించి చేసిన వినతిని నెరవేర్చేందుకు అంగీకరించారనీ ఛైర్మన్ తెలిపారు. ముఖ్య మంత్రి నీ కలిసిన వారిలో ఛైర్మన్ ఎ అనంతసేన్ రెడ్డి తో పాటు న్యాయ వాదులు కొండా రెడ్డి తదితులు పాల్గొన్నారు. **సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

## మైసిగండి ఆలయ హుండీకి రూ.14.12231ల ఆదాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేవాదాయధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్‌కుమార్ హాజరై హుండీలెక్కింపును పర్యవేక్షించారు. ఈసందర్భంగా గడిచిన 69రోజులకు గాను భక్తుల నుండి అమ్మవారి హుండీకి 14లక్షల 12వేల232 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఫౌండర్‌ట్రస్టీ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు తెలిపారు. ఇట్టి ఆదాయాన్ని కడ్తాల్ కెనరా బ్యాంక్ ఆలయ ఖాతాలో జమ చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక, ఉద్యోగులు ఆర్.పి భాస్కర్, అరుణ్, మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, వెంకట్ రమణ, సంతోష్ కుమార్, కృష్ణ, రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, కృష్ణయ్య, చారి, హర్షవర్ధన్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర దళిత విభాగం ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పోలీసు సభ్యులు బక్కని నరసింహ్ములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేఎంసీ నూతన భవనంపై త్రిబుల్ ఎక్స్ ఏర్పాటు చేయడాన్ని ఖండించిన నవీన్ ముదిరాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన భవనంపై త్రిబుల్ ఎక్స్ గుర్తింపు పెట్టి నిర్మాణం చేయడాన్ని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ ఖండించారు. ఈ మేరకు ఆయన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నవీన్ ముదిరాజ్ అభ్యంతరంపై కార్పోరేషన్ అధికారులు త్రిబుల్ ఎక్స్ గుర్తింపును తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రిబుల్ ఎక్స్‌ను అధికారులు తొలగించడం సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల పని తీరును హర్షించారు. త్రిబుల్ ఎక్స్ స్థానంలో బీజేఎంసీ అని చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.





ఆంగన్– హౌస్ ఆఫ్ గవిన్స్ నుండి అబిడ్స్లో నూతన స్టోర్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రత్యేకమైన ఫ్యాషన్ షోను నిర్వహించింది. మోడళ్లు ఐదు సీక్వెన్సీలలో బ్రైడల్ ట్రెండ్స్ కు అనుగుణమైన కలెక్షన్ ను ప్రదర్శించారు. ఇటు ఫ్యాషన్ ..అటు బ్రైడల్ లుక్స్ తో ముద్దుగుమ్మలు వయ్యారాల నడకలతో హొయలొలికించారు. కార్యక్రమంలో షో డైరెక్టర్ బకాష్ అలీ తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ హైదరాబాద్**

## బాపూఘాట్‌లో వైద్యాధికారులకు,ఏఎన్ఎంలకు సర్టిఫికేట్లను ప్రధానం చేసిన మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు శోభ పాండే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లోగల గాంధీ సమాధివద్ద నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండే పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శోభ పాండే ప్రత్యేకంగా కుష్టు వ్యాధి నివారణకు పాటుపడుతున్న ఉత్తమ వైద్యాధికారులను,ఏ.ఎన్.ఎం.లను,ఆశా వర్కర్లను ఘనంగా సత్కరించి, వారికి మెమోంటోలు, సర్టిఫికేట్లను అందజేశారు.

## టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,జె. బాల్‌రాజ్,ఖలీద్‌తో పాటు జి.ప్రభాకర్,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, యూనిట్ అధ్యక్షులు,కార్యదర్శులుకల్సి ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## బాపూఘాట్‌లో స్పర్ష్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కళంకం,వివక్ష సమస్యను పరిష్కరించడానికి 2017లో సెంట్రల్ లెప్రసీ డివిజన్ ద్వారా ఎన్.ఎల్.పి.కింద “స్పర్ష్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్” అనే దేశ వ్యాప్త ప్రచారాన్ని ప్రవేశపెట్టారు. జనవరి,30 తేదినుంచి ప్రారంభం అయిన ఈ ప్రచారం పక్షం రోజులపాటు నిర్వహించబడుతుందన్నారు. కుష్టు వ్యాధి నిరోధక దినోత్సవంను ఈ సంవత్సరం థీమ్ “బీట్ లెప్రసీ అండ్ ఎండింగ్ స్టిగ్మా అండ్ ఎంబ్రేసింగ్ డిగ్నిటీ అనేది అన్ని లైన్ డిపార్టుమెంట్‌లతో కూడిన సమిష్టి కృషితో కుష్టు వ్యాధికి సంబంధించిన కళంకం,వివక్షతో పోరాడాలనే ఆశతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం కుష్టు వ్యాధి ,స్వర్ష్ లెప్రసీ అవేర్‌నెస్ ఉన్న వ్యక్తుల జీవితాలపై దాని తీవ్రమైన ప్రభావాలపై అవగాహన తీసుకురావడానికి అంకితం చేస్తూ ఈనెల 30వ తేదినుంచి ఫిబ్రవరి,13వ తేదివరకు హైదరాబాద్ జిల్లాలో లెప్రసీ పక్షం పాటిస్తున్నట్లు, మొత్తం పక్షం రోజులపాటు ప్రచారం,కుష్టు వ్యాధి నిర్ధారణ,నిర్వహణలో ప్రత్యక్షంగా,పరోక్షంగా పాలు పంచుకున్న కేంద్రాలు,కుష్టు వ్యాధి బాధిత వ్యక్తుల్లో మరింతగా వ్యాప్తి చెందడాన్ని ముందస్తుగా గుర్తించడం,అరెస్టు చేయడం ,రాబోయే వైకల్యాలను గురించి సందేశాలను వ్యాప్తి చేయడానికి ఏంపిక చేయబడ్డాయన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ వైద్యాధికారులకు,ఏ.ఎన్.ఎం.లకు సర్టిఫికేట్లు,మెమోంటోలను,ఆశా వర్కర్‌లకు నగదును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణలో తోడ్పాడిన ఎన్.జి.ఓ.లు,ప్రైవేట్ డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటి, జిల్లా లెప్రసి అధికారి డా. నిర్మల, ప్రభావతి, పారా మెడికల్ ఆఫీసర్లు,న్యూక్లియస్ మెడికల్ టీమ్ వనిత,డా. ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

### - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా,రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో ఎంజీ రోడ్డు వద్ద గాంధీ విగ్రహానికి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ , అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, మహేశ్వరి, శేషికుమారి మరియు డివిజన్ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ గారికి ఘన నివాళులు అర్పించారు.



## క్రీడాకారులను కేంద్రం ప్రోత్సహిస్తుంది

### మల్క కొమురయ్య



సికింద్రాబాద్, మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని....అందులో భాగంగానే ఖేలో ఇండియా పేరుతో క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ లక్షలాది మంది యువతను క్రీడాకారులుగా తీర్చి దిద్దిందని బిజెపి నేత మల్క కొమురయ్య అన్నారు.ఖేలో మల్కాజ్ గిరి పేరుతో రేపటి నుండి కుతుబ్బుల్లపుర్ లో జరగనున్న క్రీడల వాల్ పోస్టర్లను మంగళవారం అయన కంటోన్మెంట్ మహేంద్ర హిల్స్ లోని బిజెపి కార్యాలయంలో బిజెపి నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు.మోడీ గారి స్ఫూర్తి తో మల్కాజిగిరి లో ఉన్న యువత నీ క్రీడ రంగం లో ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని అన్నారు .

## ముఖ్యమంత్రిని కలిసిన కాప్రా కార్పోరేటర్ స్వర్ణరాజ్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి మార్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో నగర కార్పోరేటర్లు దర్బల్లి రాజశేఖర్, సీఎన్ రెడ్డి, జితేంద్రనాథ్, జగదీష్ గౌడ్, రజితారెడ్డి, విజయరెడ్డిలు ఉన్నారు.